TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

ఆదిలాబాద్ ప్రతిధ్వని

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 133 | ఆదివారం 20 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

హెచ్-1బీ వీసాపై ట్రంప్

కీలక నిర్ణయం..

హెచ్-1బీ వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాకు సంబంధించిన లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో తీసుకొచ్చిన ఈ నిబంధన ఈ నెలలో ముగియాల్సి ఉంది. తాజాగా దీనిని 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించారు.. విదేశీ ఉద్యోగులను హెచ్-1బీ కేటగిరీ కింద అమెరికాలోకి తీసుకురావాలంటే వారి పిటిషన్‌తో పాటు లక్ష డాలర్ల చెల్లింపు అవసరమయ్యేలా ట్రంప్ 2025 సెప్టెంబర్‌లో నిబంధన తీసుకొచ్చారు. ఏడాది పాటు ఈ నిబంధన అమల్లో ఉంటుందని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిబంధనను మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత అవుట్ సోర్సింగ్ ఇస్తున్న కంపెనీల హెచ్-1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని అమెరికా ప్రభుత్వం పేర్కొంది



ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు..

2లో



‘పీఎం సూర్యఘర్’ పథకం విజయవంతం

50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు

ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు

అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే

ప్రధాని నరేంద్ర మోదీ

దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ, వాతావరణ సదస్సు ప్రారంభమైంది. ‘ది ఫ్యూచర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ డైనమిక్స్’ పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ శనివారం విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సదస్సును జాతీయ హరిత న్యాయస్థానం (ఎన్‌జీటీ) సెప్టెంబర్ 19, 20 తేదీల్లో నిర్వహిస్తోంది. ఈ అంతర్జాతీయ సదస్సులో భారత్‌తో పాటు 17 దేశాలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు పాల్గొంటున్నారు

రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో

ప్రజలకు తెలుసు: బండి సంజయ్




2

సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు.

‘నాలాపై జన్వాడ

ఫాంహౌస్ నిర్మాణం’..



2

జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది.



ఎర్రవల్లిలో మూడో రోజు ముమ్మరంగా

కొనసాగుతున్న భూముల రీ-సర్వే

వార్త 2లో



2

హఫీజ్‌పేట్ ఘటన.. హోంగార్డ్ ఆనంద్‌పై వేటు

కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల

విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్



2

మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.



2

బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై అనర్హత వేటు: కిషన్ రెడ్డి

పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఆరోపించారు.

ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ సదస్సు..





‘పీఎం సూర్యఘర్’ పథకం విజయవంతం

50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు

ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు

అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే

ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషణేత్రం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో అంతర్జాతీయ పర్యావరణ, వాతావరణ సదస్సు ప్రారంభమైంది. ‘ది ఫ్యూచర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ డైనమిక్స్’ పేరుతో నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రధాని నరేంద్ర మోదీ శనివారం విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు. ఈ సదస్సును జాతీయ హరిత న్యాయస్థానం (ఎన్‌జీటీ) సెప్టెంబర్ 19, 20 తేదీల్లో నిర్వహిస్తోంది. ఈ అంతర్జాతీయ సదస్సులో భారత్‌తో పాటు 17 దేశాలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, న్యాయ ప్రతినిధులు పాల్గొంటున్నారు ఈ కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. ‘పీఎం సూర్యఘర్’ పథకం విజయవంతమైందని, 50 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు ఏర్పాటయ్యాయని అన్నారు. ఆధునిక వాతావరణ సవాళ్లకు భారత్ పరిష్కారాలు అందిస్తోందన్నారు. అలాగే ప్రపంచంలోనే అత్యంత పొడవైన రైలు భారత్‌లోనే ఉందని పేర్కొన్నారు. ఇక, భారత్‌లో ఈవీ విప్లవం రావాల్సి ఉందని అన్నారు. కర్బన ఉద్గారాల విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలను అనవసరంగా నిందిస్తున్నారని, అభివృద్ధి చెందిన దేశాల తలసరి కర్బన ఉద్గారాలు భారత్‌తో పోలిస్తే ఆరు రెట్లు ఎక్కువగా ఉన్నాయని మోదీ చెప్పారు . ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న పర్యావరణ, వాతావరణ సవాళ్లపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు . పర్యావరణ విధానాల రూపకల్పన, అమలు, పర్యవేక్షణలో ఉన్న లోపాలను గుర్తించడంతో పాటు వివిధ దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు, ఉత్తమ పద్ధతులపై అనుభవాలను పంచుకోనున్నారు. వాతావరణ న్యాయం, జీవవైవిధ్యం, పర్యావరణ చట్టాలు, పునరుత్పాదక ఇంధనం, అడవుల పరిరక్షణ, పర్యావరణ పరిపాలన వంటి అంశాలపై సదస్సులో సాంకేతిక సమావేశాలు నిర్వహిస్తున్నారు.

హెచ్-1బీ వీసాపై ట్రంప్ కీలక నిర్ణయం..

మరో ఏడాది పాటు లక్ష డాలర్ల ఫీజు..

ఇంటర్నెట్ డెస్క్:

హెచ్-1బీ వీసా విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వీసాకు సంబంధించిన లక్ష డాలర్ల చెల్లింపు నిబంధనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో తీసుకొచ్చిన ఈ నిబంధన ఈ నెలలో ముగియాల్సి ఉంది. తాజాగా దీనిని 2027 సెప్టెంబర్ 21 వరకు పొడిగించారు,. విదేశీ ఉద్యోగులను హెచ్-1బీ కేటగిరీ కింద అమెరికాలోకి తీసుకురావాలంటే వారి పిటిషన్‌తో పాటు లక్ష డాలర్ల చెల్లింపు అవసరమయ్యేలా ట్రంప్ 2025 సెప్టెంబర్‌లో నిబంధన తీసుకొచ్చారు. ఏడాది పాటు ఈ నిబంధన అమల్లో ఉంటుందని అప్పట్లో ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిబంధనను మరో ఏడాది పాటు పొడిగించారు. 2025లో ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత అవుట్ సోర్సింగ్ ఇస్తున్న కంపెనీల హెచ్-1బీ రిజిస్ట్రేషన్లు 92 శాతం తగ్గాయని అమెరికా ప్రభుత్వం పేర్కొంది,హెచ్-1బీ కార్యక్రమంలో కొన్ని సంస్థలు అక్రమాలకు పాల్పడుతున్నాయని ట్రంప్ వర్గం ఎప్పట్నుంచో ఆరోపిస్తోంది. అమెరికన్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా తక్కువ వేతనాలతో విదేశీ ఉద్యోగులను నియమించుకుంటూ చాలా సంస్థలు ఈ వీసా కార్యక్రమాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని ఆరోపణలు చేస్తోంది. దీంతోనే ఈ నిబంధనను ట్రంప్ ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది. హెచ్-1బీ వీసాలపై భారతీయ సాంకేతిక నిపుణులు పెద్ద సంఖ్యలో ఆధారపడ్డారు (ఎ-1డీ జఱయి ×అఒఱు). ముఖ్యంగా ఐటీ, సాఫ్ట్‌వేర్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో అమెరికాలో ఉద్యోగాల కోసం ఈ వీసా కీలకంగా ఉంది. ఈ లక్ష డాలర్ల ఫీజు నిబంధన భారతీయులపై తీవ్ర ప్రభావం చూపనుంది. కాగా, అమెరికాలో ఇప్పటికే ఉన్న హెచ్-1బీ ఉద్యోగుల రెన్యువల్స్‌కు ఈ లక్ష డాలర్ల చెల్లింపు వర్తించదు.

రేవంత్-కేటీఆర్ మైత్రి ఏంటో ప్రజలకు తెలుసు: బండి సంజయ్

హైదరాబాద్,

సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మైత్రి ఏంటో ప్రజలకు తెలుసన్నారు. సర్వే నంబర్లతో సహా చెప్పి కేటీఆర్ బాధపడకుండా ఉండేలా డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. కొత్తగా పొలిటికల్ డ్రామాలు చేస్తూ ఎంపీలు, ఎమ్మెల్సీలను పంపి తమాషాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. వాళ్లు వెళ్లేది ఎందుకు హద్దులు కొలవడానికా అని ప్రశ్నించారు. ఏఐసీసీకి ముడుపులు ముట్టక సమస్య సైడ్ ట్రాక్ అవుతోందని అన్నారు. ముందు కేసీఆర్ కుటుంబంపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు.కేటీఆర్ సుద్దపూస మాటలు ఆపాలని కేంద్ర మంత్రి అన్నారు. పొత్తూర్ లాజిస్టిక్ పార్క్ నడుపుతోంది కేటీఆర్ అని.. కొంతమందితో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు నడుపుతున్నారని తెలిపారు. ఖానాపూర్‌లో టికెట్ మార్చడానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఒకప్పుడు ఆంధ్ర అడ్వాకేట్లు అన్న కేటీఆర్.. ఇప్పుడు వాళ్లతోనే ఎందుకు గడుపుతున్నారని నిలదీశారు. ఈరోజు రోజ్‌గార్ మేళా ద్వారా రెండు వందల మందికిపైగా ఉద్యోగ పట్టాలు ఇచ్చామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలలో నిరుపేద బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఖైరతాబాద్ ఉపఎన్నిక అనివార్యం అవుతుందన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఆ ఎన్నికలో బీజేపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

‘నాలాపై జన్వాడ ఫాంహౌస్ నిర్మాణం’..

కాంగ్రెస్ ఎంపీల సంచలన కామెంట్స్

రంగారెడ్డి,

జన్వాడ ఫాంహౌస్‌పై కాంగ్రెస్ ఎంపీలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫాంహౌస్ నిర్మాణానికి అనుమతులు లేవని, నాలాపై ఫాంహౌస్‌ను కట్టారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈరోజు(శనివారం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల బృందం జన్వాడ ఫాంహౌస్‌కు వెళ్లింది. ఈ సందర్భంగా ఫాంహౌస్ భూములను ప్రజాప్రతినిధుల బృందం పరిశీలించింది. అనంతరం కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ.. అక్రమాలను ప్రజలకు తెలియజేయాలనే జన్వాడ ఫాంహౌస్‌కు వచ్చామని తెలిపారు. ఫాంహౌస్‌ను నాలాపై కట్టారని.. దీని నిర్మాణానికి అనుమతులు లేవన్నారు. ఫాంహౌస్ ఎవరి పేరుపై ఉందో స్పష్టత లేదని మల్లు రవి అన్నారు.

ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టారు: చామల

ఫాంహౌస్ దగ్గరకు వస్తే ప్రదీప్‌రెడ్డి కేసులు పెడతామన్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు. అసలు ఇన్ని ఎకరాల్లో ఫాంహౌస్ ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. జన్వాడ ఫాంహౌస్ దగ్గర డ్రోన్ ఎగరవేస్తే రేవంత్‌రెడ్డిపై కేసు పెట్టారని మండిపడ్డారు. కేటీఆర్ స్నేహితుడే ప్రదీప్‌రెడ్డి అని.. ఆయనకు ఫాంహౌస్ భూమి ఎలా వచ్చిందని నిలదీశారు. కేటీఆర్ జన్వాడ ఫాంహౌస్‌లో అద్దెకు ఉంటున్నారని ప్రదీప్ చెప్పారని తెలిపారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అక్రమంగా జన్వాడలో ఫాంహౌస్ నిర్మించారని ఆరోపణలు గుప్పించారు. సత్యం రామలింగరాజు భూముల్లో ఫాంహౌస్ నిర్మించారని తెలిపారు. కేటీఆర్ సతీమణి శైలిమ పేరుతో ఇక్కడ భూమి ఉందన్నారు. కేటీఆర్ అత్త పేరుపై కూడా భూములు ఉన్నాయని చెప్పారు. ఈ భూములన్నీ శతబిష ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీవి అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

ఫాంహౌస్ వద్ద ఉద్రిక్తత

జన్వాడ ఫాంహౌస్ వద్ద కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఫాంహౌస్ భూములను పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ నేతల బృందాన్ని బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని పక్కకు నెట్టేశారు. ఈ క్రమంలో హైటెన్షన్ నెలకొంది.

కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నాం: మహేశ్ గౌడ్

ఢిల్లీ,

మాజీ సీఎం కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ (మీిష్ఠవంష్ఠ ఖబఖితీ +శీబఽ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల భూముల విచారణపై కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఢిల్లీలో ఏబీఎన్‌తో మహేశ్ కుమార్ గౌడ్ ఈరోజు (శనివారం) మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు సెండాఫ్ చెప్పడానికి ఢిల్లీకి తాము వచ్చామని తెలిపారు. కేసీఆర్ కుటుంబ భూముల వ్యవహారంపై అధికారుల విచారణ కొనసాగుతోందని చెప్పారు.

ఆ భూములు కేసీఆర్ కుటుంబానికి ఎలా వచ్చాయి..

ఇన్ని వందల ఎకరాల భూములు కేసీఆర్ కుటంబానికి ఎలా వచ్చాయని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ఆ భూములు వారివి అయితే పేపర్లు చూపించాలని సవాల్ చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు, దళితులకు సొంతింటి కల నెరవేర్చడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. 22ఏ పాపం కాంగ్రెస్ పార్టీది కాదని తెలిపారు. 22ఏ పై కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాల నేతలు విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం విచారణపై సీబీఐకి లేఖ రాశామని, విచారణ ఎందుకు చేయడం లేదో కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు చెప్పాలని సవాల్ చేశారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ డీసీసీలు, కార్పొరేషన్, పదవులు పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

మహాగణపతికి మహేశ్ గౌడ్ ప్రత్యేక పూజలు..

ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మహాగణపతి పూజ కార్యక్రమంలో మహేశ్ గౌడ్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక పూజ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని, పాడిపంటలతో రైతులు సుభిక్షంగా ఉండాలని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉండాలని భగవంతుడిని ప్రార్థించానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కి కనువిప్పు..

కేసీఆర్ చేసిన దారుణాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ‘హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కి కనువిప్పు. దానం నాగేందర్ తీర్పు మాకు చెంపపెట్టు అంటున్నారని, కానీ బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఇది చెంపపెట్టు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబిత ఇంద్రారెడ్డిని గులాబీ పార్టీలో చేర్చుకొని మంత్రి పదవులు ఇచ్చారు.హై కోర్టు తీర్పు ఇచ్చింది.. అదే మా వాళ్లు బీఆర్ఎస్‌లో చేరినప్పుడు జడ్జిమెంట్ ఉండి ఉంటే వేరే విధంగా ఉండేది. తప్పుడు సంస్కృతిని తీసుకొచ్చింది బీఆర్ఎస్. మా ప్రభుత్వాన్ని కూలగొడతామని చెప్పారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్‌కు చెంపపెట్టు. తలసాని, సబిత ఇంద్రారెడ్డి మంత్రులను చేశారు. ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు. వివిధ రాష్ట్రాల్లో బీజేపీ వేరే పార్టీల నేతలను చేర్చుకున్నారు. మా గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు. ప్రజాస్వామ్యాన్ని మోదీ, అమిత్ షా సర్వనాశనం చేశారు. మోదీ, అమిత్ షా దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారు. ఈ పరిస్థితుల ప్రభావంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాకు మద్దతు ఇచ్చారు. 2014లో జరిగిన పార్టీ ఫిరాయింపు, 2023లో జరిగిన ఫిర్యాంపులకు వ్యత్యాసం ఉంది. ఉప ఎన్నిక ఎప్పుడు వచ్చిన సిద్ధంగా ఉన్నాం.

హఫీజ్‌పేట్ ఘటన.. హోంగార్డ్ ఆనంద్‌పై వేటు

హైదరాబాద్,

నగరంలోని హఫీజ్‌పేట్ రైల్వేస్టేషన్ వద్ద మహిళపై దాడి చేసిన ఘటనలో హోంగార్డ్‌పై వేటు పడింది. హోంగార్డ్ ఆనంద్‌ను సర్వీసు నుంచి డిస్మిస్ చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వికారాబాద్‌కు చెందిన తెలంగాణ పోలీస్ హోంగార్డ్‌ను డిస్మిస్ చేస్తూ ఆ జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే మహిళపై దాడి ఘటనలో ఆనంద్‌పై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకున్నారు.

డీజీపీ సీరియస్..

మరోవైపు ఈ ఘటనపై డీజీపీ సీవీ ఆనంద్ సీరియస్ అయ్యారు. వెంటనే హోంగార్డ్ ఆనంద్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది ఏ స్థాయి వారైనా.. ఎలాంటి పరిస్థితి ఎదురైనా ఇలాంటి ప్రవర్తనను క్షమించలేమన్నారు. ఇది శిక్షణ, ఆదేశాలకు విరుద్ధమని తెలిపారు. మహిళ పట్ల హోంగార్డ్ ప్రవర్తన ఖండించదగినదని డీజీపీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎర్రవల్లిలో మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతున్న భూముల రీ-సర్వే

సిద్దిపేట జిల్లా

గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి పరిధిలో సర్వే నంబర్ 325 భూముల రీ-సర్వే మూడో రోజు ముమ్మరంగా కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ, సర్వే అధికారులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పాండవుల చెరువు, గుట్ట ప్రాంతాలు, కాలువల హద్దులను క్షేత్రస్థాయిలో శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా గుర్తిస్తున్నారు. మరోవైపు శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన 113 ఎకరాల భూమి విలీనంపై గ్రామస్థులు స్పందిస్తూ పాత రికార్డుల ప్రకారం న్యాయం చేయాలని కోరుతున్నారు. సర్వే నివేదిక ఆధారంగా రైతులకు త్వరలో నోటీసులు జారీ కానున్నాయి.

బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానంపై అనర్హత వేటు: కిషన్ రెడ్డి

హైదరాబాద్,

పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి, బీఆర్ఎస్‌లో కేసీఆర్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లను పార్టీలోకి చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా కొనసాగుతూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేశారని అన్నారు. బీజేపీ న్యాయ పోరాటం వల్లే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ భూదందా పార్టీలేనని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ‘దోచుకోవాలి, దాచుకోవాలి.. పది తరాలకు సరిపోయెంత సంపాదించుకోవాలి. దోపిడీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ పడుతున్నాయి’ అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌పై అనేక అవినీతి ఆరోపణలు చేసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రెండు పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని డ్రామాలు ఆడుతున్నాయని ఆరోపించారు. అనేక హామీలిచ్చి నెరవేర్చకపోగా ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే ఒకరపై ఒకరు పరస్పరం దోపిడీ ఆరోపణలు చేసుకుంటున్నారని విమర్శించారు. దోపిడీ చేసిన వారిని ఫాంహౌస్‌లకే పరిమితం చేశారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారో రాహుల్ గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. దుర్మార్గపు రాజకీయ అవినీతిపరులను తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికలకైనా బీజేపీ సిద్ధంగా ఉంటుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

దేవరకద్ర అభివృద్ధికి మరో అడుగు.. దేవరకద్రలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

జీఎంర్ కృషికి మంత్రి సహకారం...

రూ.210 కోట్లకుపైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు...

దేవరకద్ర, అన్వేషనేత్రం సెప్టెంబర్ 19 :

వెయ్యి రోజుల్లో రూ.1,034 కోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ నిధులతో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్న ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జీఎంర్ కృషికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరోసారి బలమైన సహకారం అందుతోంది. నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు, ఆలయ అభివృద్ధి వంటి మౌలిక వసతుల పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం పర్యటించనున్నారు.జీఎంర్ కృషి మంత్రి కోమటిరెడ్డి సహకారం ,దేవరకద్ర అభివృద్ధికి వేగం అన్న రీతిలో పలు కీలక కార్యక్రమాలు ముందుకు సాగనున్నాయి.సెప్టెంబర్ 20న ఉదయం 10 గంటలకు దేవరకద్ర పురపాలక సంఘం పరిధిలోని మీనుగోనిపల్లి వద్ద రూ.158.36 కోట్లతో చేపట్టనున్న హెచ్ఏఎం



రహదారి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే జీఎంర్ అన్నగారు శంకుస్థాపన చేయనున్నారు. ఈ రహదారులు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అనుసంధానాన్ని బలోపేతం చేయనున్నాయి.అనంతరం ఉదయం 11 గంటలకు కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో ఫర్దీపూర్--ముచ్చింతల మధ్య ఒకచెట్టు వాగుపై రూ.40 కోట్లతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.ఈ వంతెన నిర్మాణంతో వర్షాకాలంలో వాగు దాటే ఇబ్బందులకు పరిష్కారం లభించడంతో పాటు ఆయా గ్రామాల మధ్య రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి.మధ్యాహ్నం 12 గంటలకు కురుమూర్తి స్వామి ఆలయ ఘాట్‌రోడ్డు పనులను మంత్రి, ఎమ్మెల్యే పరిశీలించనున్నారు.ఇప్పటికే ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుండగా, ఘాట్‌రోడ్డు పనులు పూర్తయితే ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా కురుమూర్తికి మరింత మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుంది.మధ్యాహ్నం ఒంటిగంటకు మదనాపూర్--ఆత్మకూర్ మధ్య ఒకచెట్టు వాగుపై రూ.6 కోట్లతో నిర్మించిన హెచ్ ఎల్ బి ను ప్రారంభించనున్నారు.

అభివృద్ధి ఎజెండాకు మరో బలమైన అడుగు


వెయ్యి రోజుల పాలనలో ఇప్పటికే రూ.1,034 కోట్లకు పైగా అభివృద్ధి, సంక్షేమ నిధులను నియోజకవర్గానికి తీసుకురావడంలో ఎమ్మెల్యే జీఎంర్ చేసిన కృషికి తాజా పనులు మరింత బలం చేకూరుస్తున్నాయి. రహదారులు, వంతెనలు, సాగునీరు, విద్య, వైద్యం, విద్యుత్, తాగునీరు తదితర రంగాల్లో చేపడుతున్న పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి జీఎంర్ కృషి చేస్తున్నారు.ప్రభుత్వ సహకారం.. జిఎంఆర్ నిరంతర ప్రయత్నం.. ప్రజలకు అందుతున్న అభివృద్ధి ఫలితాలు --- ఇదే దేవరకద్ర అభివృద్ధి ఎజెండా.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటనతో మరోసారి నియోజకవర్గ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం లభించనుంది. ముఖ్యంగా రహదారులు, వంతెనల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడనుంది. వెయ్యి రోజుల అభివృద్ధి ఒక ట్రైలర్ మాత్రమే.. దేవరకద్ర భవిష్యత్ అభివృద్ధికి ఇది మరో కీలక అడుగు అనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది.

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా గొప్పది.. ప్రజా గాయిని వేముల పుష్ప

నకిరేకల్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 19:

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 08 వార్డు,సంతోష్ నగర్ మహిళ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన విగ్నేశ్వరుణ్ణి దర్శించుకుని అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా గాయిని ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.





మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క సమీక్ష

అన్వేషనేత్రం, హైదరాబాద్ సెప్టెంబర్ 19:

త్వరలో మల్లూరు క్షేత్రంలో పర్యటించి అభివృద్ధి పనుల డిజైన్ ఖరారు చేయాలని నిర్ణయం కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం తదితర సౌకర్యాల అభివృద్ధికి చర్యలు దేవాలయ పవిత్రతకు, ప్రస్తుత నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశం ములుగు జిల్లాలోని ప్రసిద్ధ మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దేవాలయ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో పాటు ప్రముఖ ఆర్కిటెక్టులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ప్రస్తుత పరిస్థితి, భక్తుల రాకపోకలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భవిష్యత్ అవసరాలు తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, మల్లూరు క్షేత్ర ప్రాశస్త్యం, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి సీతక్క






సూచించారు. అభివృద్ధి పనులలో భాగంగా కళ్యాణ మండపం, డార్మిటరీ, అన్నదాన సత్రం వంటి అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయడంపై సమావేశంలో చర్చించి, వాటి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.అదేవిధంగా, దేవాలయ ప్రధాన నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది లేదా డిస్టర్బెన్స్ కలగకుండా, క్షేత్ర పవిత్రతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణ స్వరూపం, పరిసర ప్రాంతాల ప్రత్యేకత, భక్తుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆర్కిటెక్టులు, అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనులకు సంబంధించిన డిజైన్‌ను ఖరారు చేసేందుకు త్వరలో మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి, అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించారు. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం దేవాలయ అభివృద్ధికి అనువైన డిజైన్‌ను ఖరారు చేయనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టాల్సిన నిర్మాణాలకు సంబంధించి భూమి స్థితిగతులు, నిర్మాణ సామర్థ్యం తదితర అంశాలను నిర్ధారించేందుకు రాక్ టెస్ట్‌ను త్వరితగతిన చేపట్టాలని నిర్ణయించారు. రాక్ టెస్ట్ నివేదిక ఆధారంగా తదుపరి నిర్మాణ పనులకు సంబంధించిన సాంకేతిక అంశాలను ఖరారు చేయనున్నారు. మల్లూరు లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సమన్వయంతో, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు.

గణపతికి ప్రత్యేక పూజలు :వేముల విపుల్





నకిరేకల్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 19:

రైసింగ్ స్టార్స్ యూత్ నకిరేకల్ ఆధ్వర్యంలో 12 వార్డు లో నిర్వహించిన గణపతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వేముల విపుల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ భగత్ సింగ్ కాలనీ లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ గారు

మైనర్‌పై ఘాతుకం: సుమోటోగా స్వీకరించిన జాతీయ మహిళా కమిషన్..

దేశ రాజధాని ఢిల్లీలో 16 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ అమానుష ఘటనను జాతీయ మహిళా కమిషన్ (ఎన్సీడబ్ల్యూ) అత్యంత తీవ్రంగా పరిగణించి సుమోటోగా కేసు నమోదు చేసింది. ప్రతి చిన్నారి భద్రత, గౌరవం, ప్రాథమిక హక్కుల రక్షణ అత్యంత కీలకమని స్పష్టం చేస్తూ, ఎన్సీడబ్ల్యూ చైర్‌పర్సన్ విజయ రహాట్కర్ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు అధికారికంగా లేఖ రాశారు.ఈ కేసులో ఫోరెన్సిక్ ఆధారాలను పకడ్బందీగా భద్రపరచాలని, నిర్ణీత కాలపరిమితిలో దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని కమిషన్ స్పష్టం చేసింది. నిందితుల పై పోక్సో చట్టంతో పాటు భారతీయ న్యాయ సంహిత పరిధిలోని కఠిన సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నిందితుల్లో 16 నుంచి 18 ఏళ్ల లోపు మైనర్లు ఎవరైనా ఉన్నట్లయితే, జువెనైల్ జస్టిస్ యాక్ట్ సెక్షన్ 15 ప్రకారం వారిపై ప్రాథమిక అంచనా నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించింది.





RNI.No. TELTEL/2010/32434
ఆవేదన పత్రిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

ఉమ్మడి పౌరస్మృతిపై బిజెపి ఉబలాటం



యూనిఫారం సివిల్ కోడ్ (యుసిసి) అంటే ఉమ్మడి పౌరస్మృతి. దీని ముఖ్య ఉద్దేశం 'అందరికీ ఒకే పౌరచట్టం'. ఇది రాజ్యాంగ నిర్మాతలు భవిష్యత్ తరాల ముందు ఉంచిన ఒక ఆదర్శ లక్షం. దేశం లోని వివిధ వర్గాల ప్రజల మధ్య ఉన్న భిన్నాభిప్రాయాలు, ఆచారాలు, సంప్రదాయాలను సమన్వయం చేసి వారందరూ స్వచ్ఛందంగా ఒకే విధమైన చట్టాన్ని అంగీకరించేలా చేయడం చాలా పెద్ద ప్రయత్నమే కాకుండా కష్ట సాధ్యమని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలకు ముందే తెలుసు. ఈ విషయంలో ఎన్డిఎ ప్రభుత్వం ఎంతవరకు సుసాధ్యం చేయగలుగుతుందో గమనించాల్సిందే. యుసిసిని కేవలం యాంత్రికంగా అమలు చేయడం కాకుండా, రాజ్యాంగ రక్షణలో ప్రతివ్యక్తికి న్యాయం జరిగేలా, సమాజం లోని ప్రతి వర్గాన్ని ఉత్తమమైన పౌర చట్టాల స్థాయికి తీసుకెళ్ల గలగాలి. మైనారిటీలను ఇతరులుగా లేదా పరాయి వారిగా భావించే పరిస్థితి రాకుండా అందరికీ వర్తించే ఉమ్మడి పౌర చట్టాన్ని అమలు లోకి తీసుకు రావాలి. దేశవ్యాప్తంగా ఈ చట్టాన్ని అమలు చేయాలని ఎన్డిఎ ప్రభుత్వానికి ఆసక్తిగా ఉంటే వివిధ వర్గాల ప్రజలు, మత పెద్దలు, పౌర సమాజ ప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, మహిళా సంఘాల నాయకులతో విస్తృతంగా చర్చలు జరపాలి. తన లక్షాలు, ఉద్దేశాల విషయంలో పారదర్శకంగా ఉండాలి. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఏకాభిప్రాయానికి వచ్చేలా చేయగలిగితే బిజెపి దేశానికి ఒక మంచి సేవ చేసినట్టు అవుతుంది. అలా కాకుండా రాజకీయ కోణంలో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలన్న తాపత్రయంతో ఎన్నికల ప్రచార నినాదంగా యుసిసిని వాడుకోరాదు. తెలుగు రాష్ట్రాలకు ఎల్నినో ముప్పు కానీ ఇప్పటివరకు ఎన్డిఎ ప్రభుత్వ చర్యలు గమనిస్తుంటే 2029 పార్లమెంట్ ఎన్నికలకు యుసిసి ప్రధాన ప్రచార అస్త్రంగా వినియోగించుకోనున్నట్టు బయటపడుతోంది. అయితే జాతీయ స్థాయిలో ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. పార్లమెంట్‌లో ఎన్డిఎకు ఉన్న సంఖ్యాబలం దృష్టా ఆ రాజ్యాంగ సవరణ చేపట్టడం సాధ్యం కాదు. అందుకనే తమ ప్రభుత్వ పాలనలో ఉన్న 21 రాష్ట్రాల్లోనే విడతల వారీగా ఈ కోడ్‌ను అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం.ఇప్పుడు దేశ వ్యాప్త చర్చకు తెరతీసినట్టయింది. సివిల్ కోడ్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నది బిజెపి దీర్ఘకాలిక లక్షాల్లో ఒకటి. బిజెపి ఆవిర్భవించిన నాటి నుంచి యుసిసి అమలు విషయంలో తన విధానాన్ని స్పష్టంగా ప్రకటిస్తూ వచ్చింది. అయితే ఈ కోడ్ ఎలా ఉండాలి? దీని పూర్తి వివరాలు ఏమిటి? తదితర విషయాలను ఇప్పటివరకు బిజెపి వెల్లడించకపోవడం గమనించాల్సిన విషయం. తన కనుసన్నల్లో నడుస్తున్న 21 రాష్ట్రాల్లో యుసిసిని అమలు చేయడానికి బిజెపి సిద్ధమవుతున్నా దీని మిత్రపక్షాల నుంచి వ్యతిరేకత కనిపిస్తోంది. బీహార్ లోని నితీశ్ కుమార్ సారథ్యం లోని జనతాదళ్ (యునైటెడ్), యుసిసి భావనకు మద్దతు ఇచ్చినప్పటికీ, అమలుకు మాత్రం అంగీకరించడం లేదు. మరో మిత్రపక్షం ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం ప్రభుత్వం కూడా యుసిసి ఆలోచనకు కట్టుబడి ఉన్నామని చెబుతూ దీనిపై మరింత చర్చ జరగాలని కోరుతోంది. ఈ రెండు మిత్రపక్షాల మద్దతు వల్లనే కేంద్రంలో ఎన్డిఎ ప్రభుత్వం మనుగడ సాగిస్తోంది. అందువల్ల కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన సూచనకు ఇవి ఎలాంటి షరతులు లేకుండా వెంటనే మద్దతు ఇస్తాయని అనుకోవడం అంత సులభం కాదు. యుసిసి ప్రధాన లక్షం 'సమానత్వం'. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కు. అయితే రాజ్యాంగం లోని ఆర్టికల్ 44 న్యాయస్థానంతో నేరుగా అమలు చేయలేని 'ఆదేశిక సూత్రాల్లో' భాగంగా ఉంది. దేశం లోని విభిన్న మతాలు, సమాజాల కోసం చారిత్రకంగా ఏర్పడిన వివిధ వ్యక్తిగత చట్టాలు ఉన్నందున యుసిసి అమలు అనేక అంశాలతో ముడిపడి ఉంది. ఉత్తరాఖండ్ 2024లో యుసిసి చట్టాన్ని అమలులోకి తెచ్చింది. అది వివాహం, విడాకులు, వారసత్వం వంటి అంశాలను నియంత్రిస్తుంది. ఇక్కడ షెడ్యూల్డ్ తెగలకు రాజ్యాంగ పరంగా కొంత మినహాయింపు కల్పించారు. గుజరాత్, మధ్యప్రదేశ్, అసోం రాష్ట్రాలు కూడా ఇలాంటి చట్టాలను ఆమోదించాయి.రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఇలాంటి కోడ్‌లను రూపొందించే ప్రక్రియను ప్రారంభించాయి. యుసిసి తరహా పౌర చట్టాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం గోవా మాత్రమే. రాజ్యాంగం లోని ఆర్టికల్ 25 ప్రతి వ్యక్తికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించే, ప్రచారం చేసే హక్కును కల్పిస్తుండగా యుసిసి దానికి విరుద్ధంగా ఉండవచ్చన్న అనుమానాలు బలంగా ఉన్నాయి. అలాగే దీన్ని అడ్డం పెట్టుకుని బిజెపి విభజన రాజకీయాలను పెంచుతుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. యుసిసి వల్ల కొన్ని ప్రాథమిక హక్కులు కోల్పోతామన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. 2022 23లో 22వ లా కమిషన్ యుసిసి అమలుపై ప్రజల, మత సంస్థల అభిప్రాయాలను కోరింది. ఆ కమిషన్ 2024లో ముగిసినా, తుది నివేదిక ఇవ్వలేకపోయింది. దేశంలో మతాలు, తెగలు, ప్రాంతాల మధ్య ఆచారాలు చాలా భిన్నంగా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో వ్యక్తిగత /మత స్వేచ్ఛను, సంప్రదాయ హక్కులను ఎలా కాపాడగలుగుతారన్న అంశం ప్రస్తుతం ముఖ్యమైన చర్చగా సాగుతోంది. ప్రస్తుతం దీనిపై బయటపడుతున్న ఆందోళన గమనిస్తుంటే యుసిసి అనే ప్రాథమిక సూత్రం గురించి కంటే దాన్ని అమలు చేయాలనుకునే ఉద్దేశం పైనే ఎక్కువగా ఉంది.

మరోసారి ఉద్యోగులపై వేటు వేయనున్న అమెజాన్

వాషింగ్టన్ :

ప్రముఖ ఇ – కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. హ్యూమన్ రీసోర్స్ (హెచ్ఆర్) విభాగం నుండి 15శాతం సిబ్బందిని తొలగించనున్నట్లు సంస్థ ప్రకటించింది. హెచ్ఆర్ యూనిట్‌పై తీవ్రంగా ప్రభావం



పడనుందని, అయితే ఇతర విభాగాల్లో కూడా ఉద్యోగాలు కోల్పోయే అవకాశం ఉందని ఫార్చ్యూన్ ఉదహరించిన పలు వర్గాలు తెలిపాయి. ఇటీవల కంపెనీ కన్స్యూమర్ డివైసెస్ గ్రూప్, వండరీ పాడ్‌కాస్ట్ విభాగం మరియు అమెజాన్ వెబ్ సర్వీసెస్ నుండి కొద్దిమంది ఉద్యోగులను తొలగించిన కొన్ని నెలల అనంతరం ఈ చర్య వచ్చింది. అయితే సంస్థ ఎప్పుడు, ఎంత మంది ఉద్యోగులను తొలగించనుంది అన్న వివరాలపై స్పష్టత లేదు. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) కోసం అమెజాన్ వందకోట్లకు పైగా ఖర్చు చేయడంతో ఈ తొలగింపులు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది కంపెనీ 100 బిలియన్ డాలర్లకు పైగా మూలధన పెట్టుబడుల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. దీనిలో అత్యధిక భాగం ఎఐ మౌలిక సదుపాయాల కోసం వినియోగించనుంది.

రూపాయి చారిత్రాత్మక పతనం

డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

ముంబయి : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.

ధరలకు బ్రేక్.. కొనుగోళ్ల జోరు

గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం న్యూఢిల్లీ: ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన గడపగడపకు జిఎస్‌టితో ముచ్చటయ్యే పండుగ ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆర్థిక మంత్రి సీతారామన్ సామాన్యుడి బడ్జెట్‌కు మరింత ఊరట కొనుగోలు శక్తివంతంతో ఆర్థిక రంగ బలోపేతం

న్యూఢిల్లీ:

ప్రజా ప్రయోజనాల సంస్కరణలో జిఎస్‌టి ప్రక్షాళన మైలురాయి, అత్యంత కీలకం అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఈ పన్నుల వ్యవస్థలో చేపట్టిన మార్పులు చేర్పులు ప్రతి కుటుంబానికి చేరుతాయి. మంచి చేస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఆర్థిక రంగంలో అత్యంత కీలక మార్పుల జిఎస్‌టి ప్రక్షాళన దశలో ప్రముఖ వార్తా సంస్థ పిటిఐకి ఆర్థిక మంత్రి శనివారం ఇంటర్వూ ఇచ్చారు. నిత్యావసర సరుకులు , విలాస సరుకులు, ఎలక్ట్రానిక్ సామాగ్రి ఈ విధంగా అనేక వినిమయ వస్తువు జిఎస్‌టి మార్పులను సంతరించుకుంటుంది. ఇంటింటికి గడపగడపకు దీని ప్రభావం కనబడుతుంది. పైగా తలసరి వినియోగం ఇనుమడిస్తుంది. దీనితో దేశ ఆర్థిక రంగం మరింత బలోపేతం అవుతుందన్నారు. సరుకుల కొనుగోళ్ల శక్తి పెరగడం అనేది భారతీయ విస్తృత మార్కెట్‌కు ఉపకరించే అంశం అవుతుందన్నారు. సఖి లాంటి ఫ్యామిలీ మూవీ 'డ్యూడ్' మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు కెరీర్ మార్గదర్శకత్వం బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జీవిత బీమా పాలసీలు ప్రయాణ బీమా ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ క్రీడా పరికరాలు వార్తా సేవ ఈ-పేపర్ చందా ఈ-పేపరు చందా త్వరలోనే ప్రజల నెలవారి బడ్జెట్ గతంతో పోల్చుకుంటే సవ్యమైన దిశలో ఉంటుందన్నారు. సరుకులు సేవల పన్ను (జిఎస్‌టి) రేట్ల తగ్గింపు ద్వారా ధరలు తగ్గేలా చూసేందుకు తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఇటువంటి తగ్గింపులకు పరిశ్రమలు కూడా ఆసక్తి చూపడం మరో మంచి పరిణామమని చెప్పక తప్పదని వెల్లడించారు. ఉత్పత్తిదార్ల తక్షణ స్పందనను ఇక్కడ ప్రస్తావించాల్సి ఉంటుందన్నారు. జిఎస్‌టి మార్పుల నిర్ణయం కొద్ది రోజులకే కార్ల తయారీదార్లు మొదలుకుంటే ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, పాదరక్షల , నగలు వజ్రాల బ్రాండ్ల వరకూ తమ ధరలలో గణనీయ తగ్గింపు ప్రకటించాయని, ఇది అనూహ్యమని వివరించారు. నూతన రేట్ల అమలు స్థాయిలో మరెన్నో సరుకుల ధరలు భారీ స్థాయిలోనే తగ్గుతాయని తెలిపారు. ఇది పండుగల సీజన్‌కు ముందస్తు పండుగ అవుతుందన్నారు. ఒకే రకమైన చిత్రాల్ని చేయడం ఇష్టం ఉండదు... పాలు, బ్రెడ్డు, పన్నీరుపై పన్ను ఉండదు సంస్కరణల్లో భాగంగా ఇకపై పాలు బన్నులు, పన్నీరు వంటి వాటిపై ఎటువంటి జిఎస్‌టి భారం ఉండదు. అన్ని అంశాలను సరైన రీతిలో పరిశీలించుకుని, క్రమపద్ధతిలో ప్రజల అవసరాలను, మా ర్కెట్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే ఈ మార్పులు చేసినట్లు సీతారామన్ చెప్పారు. సవ్యమైన సమీక్షల ఈ బృహత్తర కార్యక్రమంతో ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని వివరించారు. త గ్గుదలతో శ్లాబ్‌ల శాస్త్రీయతతో ప్రజల వద్ద మరిం త డబ్బు ఆడే పరిస్థితి ఏర్పడుతుంది. ఇంతకు ముందు ఓ వందరూపాయలతో మార్కెట్‌కు వెళ్లి కొనుక్కున్న సరుకులను ఇప్పుడు అదే వందతో తెచ్చుకునే సరుకులను సరిపోల్చుకోవచ్చునని చెప్పారు. ఇంతకు ముందుతో పోలిస్తే ఒక్కటిన్నర శాతం వరకూ ఎక్కువ మన బ్యాగుల్లోకి చేరుతాయన్నారు. ఇంతకు ముందు కొన్ని రకాల వస్తువులు , ప్రత్యేకించి ఆహార సరుకుల వర్గీకరణలో తలెత్తిన గందరగోళాన్ని ఇప్పుడు లేకుండా చేసినట్లు వివరించారు. ఇంతకు ముందు క్రీమ్‌బన్నులు 18 శాతం శ్లాబ్‌లో ఉండేవి. దీనిని ఇప్పుడు 5 శాతం పరిధిలోకి తీసుకువచ్చారు.



RNI.No. TELTEL/2010/32434
ఆవేదన పత్రిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భేష్..

ఎంఎస్ఎంఇలకు మద్దతును పెంచాయి

రుణాల జారీలో ప్రయివేటు బ్యాంక్‌ల కంటే మెరుగు

ఆర్థిక సేవల కార్యదర్శి ప్రశంస


న్యూఢిల్లీ :

బ్యాంకింగ్ సేవలను అందించడంలో ప్రభుత్వ రంగ సంస్థలు మెరుగ్గా పని చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక సేవల కార్యదర్శి ఎం నాగరాజు అన్నారు. రుణాల వృద్ధిలో ప్రయివేటు రంగ బ్యాంకిల కంటే ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు బాగా ముందంజలో ఉన్నాయని ప్రశంసించారు. రుణాల పరిశీలన, రుణ ప్రమాణాలు, ప్రాజెక్ట్ రుణాల పర్యవేక్షణలో పిఎస్‌బిలు భారీ వృద్ధిని సాధించాయన్నారు. బుధవారం జలంధర్‌లోని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎంఎస్ఎంఇ స్పోర్ట్స్ క్లస్టర్ శాఖను నాగరాజు లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రభుత్వ బ్యాంకులు సామర్థ్యం, పారదర్శకత, విశ్వాసంపై దృష్టి సారించడం వల్ల వినియోగదారులు మళ్లీ వీటి వైపు ఆకర్షితులవుతున్నారు. భారత ఆర్థిక వృద్ధికి ముఖ్యమైన ఎంఎస్ఎంఇలు, స్టార్టప్‌లకు బ్యాంకులు మరింత మద్దతు అందించాలి." అని నాగరాజు కోరారు. ప్రతి కస్టమర్‌ను గౌరవంతో చూస్తూ, డిజిటల్ సేవలు సులభంగా, స్థిరంగా, అందరికీ అందుబాటులో ఉండేలా చూడలని సూచించారు. 'జలంధర్ క్రీడా పరిశ్రమ ఎంఎస్ఎంఇ అభివృద్ధి, ఆవిష్కరణ ప్రపంచ పోటీతత్వానికి ఒక ఉదాహరణ. ఈ కొత్త శాఖలు అందరినీ కలుపుకొని, రంగాల వారీగా వృద్ధిని ప్రోత్సహిస్తాయి. ఇవి ఔత్సాహికవేత్తలను బలోపేతం చేస్తాయి. ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి. దేశ ఉత్పాదన సామర్థ్యాన్ని పెంచుతాయి." అని పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్ ఎండి, సిఇఒ స్వరూప్ కుమార్ సాహా పేర్కొన్నారు.



గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న వేముల విపుల్





అన్వేషనేత్రం,నకిరేకల్ సెప్టెంబర్ 19:

శ్రీ శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో నవయవ యూత్,గర్జ బ్రదర్స్,రవన్ యూత్, చేగువేరా యూత్,బిసి కాలనీ,ఎస్సీ కాలనీ,గౌడ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపాలను దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ యువనేత వేముల విపుల్... కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

కాంగ్రెస్ పార్టీ యువనేత వేముల విపుల్





అన్వేషనేత్రం,నకిరేకల్ సెప్టెంబర్ 19 :

నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామం... శ్రీ కృష్ణ యూత్, మల్లికార్జున యూత్, యువసేన యూత్, శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ యువనేత,ఎమ్మెల్యే తనయుడు వేముల విపుల్ ముఖ్య అతిథులుగా పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథునికి ఏర్పాటు చేసిన మహామండపంలో స్వామి వారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి,వార్డు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.కమిటీ సభ్యులు మహిళలు,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో కోదాడలో మెగా జాబ్ మేళ.

ప్రతిభకు ప్రాధాన్యం..అవకాశాలకు వేదిక..మీ నైపుణ్యం,మీ అర్హత, మీ భవిష్యత్..ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు, మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మెగా జాబ్ మేళా--2026 వేదికగా నిలవనుంది..అర్హత ఉన్న ప్రతి యువతీ యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి
(తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్)



విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి.. రజితపరమేశ్వర్ రెడ్డి

అన్వేషనేత్రం,ఉప్పల్ సెప్టెంబర్ 19:

ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పలు కాలనీలో స్వరూప్ నగర్ శ్రీకర అపార్ట్మెంట్ సౌత్ స్వరూప్ నగర్ ,బార్ల కృష్ణ న్యూ భరత్ నగర్ బీరప్ప గడ్డ భరత్ నగర్ శక్తి గణపతి యూత్ అసోసియేషన్ రాఘవేంద్ర నగర్ కాలనీ సత్య నగర్ హనుమాన్ టెంపుల్ సాయి రామ్ నగర్ కాలనీ విజయపూరి కాలనీ వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు రజితపరమేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కాలనీ వాసులతో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







వెయ్యి రోజులు.. రూ.1,034 కోట్ల సంక్షేమభివృద్ధి...

దేవరకద్ర నియోజకవర్గ ప్రజల్లో ప్రస్తుతం ఒకటే విస్తృత చర్చ...
మరో 10 ఏళ్లపాటు ఎమ్మెల్యేగా జిఎంఆర్ కె అవకాశం ప్రజల్లో చర్చ
రోజుకు సగటున కోటి రూపాయలకు పైగా నిధులతో దేవరకద్రలో అభివృద్ధి పనులు

దేవరకద్ర,అన్వేషనేత్రం సెప్టెంబర్ 19:



వెయ్యి రోజుల కాలంలో సుమారు రూ.1,034 కోట్ల నిధులతో దేవరకద్ర నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై స్థానికంగా విస్తృత చర్చ జరుగుతోంది. సగటున రోజుకు రూ.1.03 కోట్ల మేర నిధులు కేటాయింపు, మంజూరు లేదా పనుల రూపంలో నియోజకవర్గ అభివృద్ధికి వినియోగించినట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.విద్య, సాగునీరు, రహదారులు, విద్యుత్, వైద్యం, పర్యాటకం, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి పలు రంగాలను కవర్ చేస్తూ ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రూ.200 కోట్ల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.55 కోట్ల అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, రూ.110 కోట్ల కురుమూర్తి ఘాట్ రోడ్డు, రూ.56 కోట్ల పాలమూరు--ముచ్చింతల రహదారి, రూ.72 కోట్లతో 13 విద్యుత్ సబ్‌స్టేషన్లు, రూ.32 కోట్ల అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్, రూ.9.50 కోట్ల కోయిల్‌సాగర్ పర్యాటక అభివృద్ధి వంటి పనులు ఇందులో ఉన్నాయి.వెయ్యి రోజులు.. వెయ్యి కోట్లకు పైగా నిధులు.. రోజుకు కోటి రూపాయలకు పైగా సగటు పెట్టుబడి అనే గణాంకాలు ప్రస్తుతం దేవరకద్ర అభివృద్ధిపై జరుగుతున్న చర్చలో ప్రధానంగా నిలుస్తున్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయి పూర్తిస్థాయి ప్రయోజనాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చిన తర్వాత వాటి ప్రభావం మరింత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

దళిత కుటుంబాలకు భూములు.. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి బాటలు

దళితుల ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
కాంగ్రెస్ అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్

హైదరాబాద్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 19:

తెలంగాణ దళిత సమాజం ఆత్మగౌరవాన్ని, సామాజిక న్యాయాన్ని మరింత బలోపేతం చేసే విధంగా ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్‌రెడ్డిగారు తీసుకుంటున్న నిర్ణయాలకు తెలంగాణ దళిత సమాజం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ అన్నారు.శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎర్రవల్లి ప్రాంతంలోని ప్రభుత్వ భూమి విషయంలో చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నామని, ప్రభుత్వ భూమి అని నిర్ధారణ అయిన పక్షంలో 800 మంది దళిత కుటుంబాలకు భూమి అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటామని ప్రకటించడం దళితుల ఆత్మగౌరవానికి ఇచ్చిన భరోసాగా భావిస్తున్నామని హెచ్.ఆర్. మోహన్ తెలిపారు.

"దళితుడికి భూమి అంటే కేవలం ఆస్తి కాదు.. ఆత్మగౌరవం"దళిత కుటుంబానికి భూమి అందించడం అంటే కేవలం ఒక ఆస్తిని ఇవ్వడం కాదని, అది ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత, సామాజిక గౌరవం, భవిష్యత్తుపై నమ్మకం, ఆత్మగౌరవం కల్పించడమని హెచ్.ఆర్. మోహన్ అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దళితులు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారికి దళిత సమాజం కృతజ్ఞతలు తెలుపుతోందన్నారు.

"35 ఏళ్ల దళితుల పోరాటానికి చారిత్రాత్మక పరిష్కారం"

దశాబ్దాలుగా కొనసాగిన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యను పరిష్కరించి, తెలంగాణను దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా నిలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారికి దళిత సమాజం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతోందని హెచ్.ఆర్. మోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా దేశంలో తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణను పేర్కొంటోంది.35 ఏళ్లుగా సాగిన ఉద్యమానికి రాజకీయ సంకల్పంతో పరిష్కారం చూపించడం దళిత సమాజ చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టం అని ఆయన అన్నారు.ఎస్సీ వర్గీకరణ ద్వారా ప్రతి ఉపకులానికి జనాభా, వెనుకబాటుతనం, సామాజిక పరిస్థితులకు అనుగుణంగా అవకాశాలు అందేలా సామాజిక న్యాయం సాధించే ప్రయత్నం జరిగిందని తెలిపారు.

"అసెంబ్లీ సాక్షిగా సామాజిక న్యాయానికి ముద్ర"

నిండు శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ముందుకు తీసుకెళ్లి, చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా అమలు దిశగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు దళితుల దీర్ఘకాల పోరాటానికి గుర్తింపుగా నిలిచాయని హెచ్.ఆర్. మోహన్ అన్నారు.భూమి -- వర్గీకరణ -- ఆత్మగౌరవం అనే మూడు అంశాలు దళిత సమాజ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నాయని, ఈ అంశాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దళితులలో కొత్త విశ్వాసాన్ని కలిగిస్తున్నాయని చెప్పారు.

"దళితులకు అండగా నిలిచే ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు"

అణగారిన వర్గాలకు ఆత్మబంధువుగా, దళితులకు ధైర్యం ఇచ్చే నాయకుడిగా సీఎం రేవంత్‌రెడ్డిగారు నిలుస్తున్నారని హెచ్.ఆర్. మోహన్ అన్నారు. "దళితులను ఓటు బ్యాంకుగా కాకుండా సమాజంలో సమాన హక్కులు, సమాన అవకాశాలు కలిగిన పౌరులుగా చూడాలి" అనే రాజ్యాంగ స్ఫూర్తితో ప్రభుత్వం ముందుకు సాగాలని ఆయన అన్నారు.దళితుల ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రభుత్వం తీసుకునే నిర్మాణాత్మక చర్యలకు తెలంగాణ దళిత సమాజం తన మద్దతును కొనసాగిస్తుందని తెలిపారు. దళితుల గుండెల్లో నిలిచిపోయే నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డిగారికి తెలంగాణ దళిత సమాజం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు. సామాజిక న్యాయం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలకు దళిత సమాజం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది" అని హెచ్.ఆర్. మోహన్ స్పష్టం చేశారు.



నిన్న సమస్య విన్నాడు... నేడు పరిష్కారం చూపించాడు



జుక్కల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 19 :

పెద్ద కొడప్‌గల్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ లబ్ధిదారుల సమస్యపై స్పందన శుక్రవారం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో విద్యుత్ సమస్యతో పాటు ఇంటి నంబర్ల కేటాయింపుపై లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యను జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ (మాజీ ప్రచార కమిటీ) సౌదగర్ అరవింద్ దృష్టికి తీసుకెళ్లారు.సమస్యను విన్న వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, లబ్ధిదారుల సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులకు ఇంటి నంబర్లను కేటాయించేలా చర్యలు చేపట్టారు.నిన్న సమస్య విన్నాడు...
నేడు పరిష్కారం అయ్యేలా చేశాడు! చెప్పడంటే చేస్తాడంతే ప్రజల సమస్య ఏదైనా...
విన్న వెంటనే స్పందించడం -- సంబంధిత అధికారులతో మాట్లాడటం -- పరిష్కారం అయ్యే వరకు కృషి చేయడం అదే సౌదగర్ అరవింద్ గారి ప్రత్యేకత.ప్రజల కోసం... ప్రజల సమస్యల పరిష్కారం కోసం... ఎప్పుడూ ముందుండే నాయకత్వానికి ప్రజల అభినందన వెల్లువ.

అర్ధరాత్రి విద్యుత్ అంతరాయంపై స్పందించిన సౌదగర్ అరవింద్

అన్వేషనేత్రం, సెప్టెంబర్ 19:





నిన్న అర్ధరాత్రి పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో స్థానిక వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.విద్యుత్ సమస్యపై స్థానిక వాసులు వెంటనే జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ (మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు) సౌదగర్ అరవింద్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు.వెంటనే స్పందించిన సౌదగర్ అరవింద్ అర్ధరాత్రి సమయంలోనే డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి చేరుకుని స్థానిక వాసులను కలిసి సమస్యను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.దీనిపై స్పందించిన అధికారులు విద్యుత్ అంతరాయానికి సంబంధించిన సమస్యను రేపటిలోగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
అర్ధరాత్రి సమయంలోనూ స్థానిక వాసుల సమస్యపై స్పందించి, అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న సౌదగర్ అరవింద్ గారికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.



యూపీఐ లావాదేవీలపై ఛార్జీలు ఎత్తివేయాలి: కల్లూరి కిషోర్



పాల్వంచ అన్వేషనేత్రం

సెప్టెంబర్ 19: యూపీఐ లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఛార్జీలను తక్షణమే ఎత్తివేయాలని టీయూసీఐ జిల్లా నాయకుడు కల్లూరి కిషోర్ డిమాండ్ చేశారు. పాల్వంచలోని టీయూసీఐ పట్టణ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూపీఐ చెల్లింపులను ప్రజలకు మరింత సరళంగా, ఉచితంగా అందుబాటులో ఉంచాలని కోరారు. వాణిజ్య లావాదేవీలపై ఛార్జీల భారం చివరకు వినియోగదారులపైనే పడే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై అదనపు భారం మోపడం సరికాదన్నారు. ఛార్జీలను ఎత్తివేయకపోతే సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పాల్వంచ పట్టణ కార్యదర్శి రాయబారపు వెంకటేశ్వర్లు, టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, శ్రీహరి, పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, మందులు అందుబాటులో ఉండాలి



పాల్వంచ అన్వేషనేత్రం

సెప్టెంబర్ 19: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు. నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కు వినతిపత్రం సమర్పించారు.
ప్రభుత్వ ఆసుపత్రులకు సరఫరా అవుతున్న మందులు పేదలకు అందడం లేదని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సుల పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో గ్రామీణ వైద్య శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్. జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్, పి.ఓ.డబ్ల్యు. జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, లిక్కి నరేష్, రాజేష్, బత్తుల నాగరాజు, కుంజ జోగారావు, మడకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడెంలో రైతులకు ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ శిక్షణ

అన్నపురెడ్డిపల్లి మండల మర్రిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆత్మ పథకం ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నూతన సాంకేతిక విధానాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. డిజిటల్ వ్యవసాయంలో భాగంగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు ప్రాముఖ్యతను, ఎరువుల కొనుగోలుకు ఉపయోగపడే ఫర్టిలైజర్ యాప్ పనితీరును రైతులకు వివరించారు. అలాగే రాబోయే యాసంగి సీజన్‌లో సాగు చేయాల్సిన 7 రకాల సన్న వరి రకాల గురించి అవగాహన



కల్పించారు. ?ఈ ఏడాది ఎల్నినో ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, రైతులు నీటి వృధాను అరికట్టడానికి మరియు అంచనా వేసిన వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ?ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అనూష, వెటర్నరీ డాక్టర్ బుచ్చిబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్, సంధ్యారాణి, శాంతి, గ్రామ ఉప సర్పంచ్ కాటన్ రాజు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో గోదావరి జలాల సందడి.. అన్నాదైవం చెరువుకు పరవళ్లు...!

అన్నపురెడ్డిపల్లి,అన్వేషనేత్రం :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ప్రతిష్టాత్మక అన్నదైవం చెరువుకు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు చేరుకున్నాయి. చెరువులోకి గోదావరి నీరు వచ్చి చేరడంతో గ్రామ రైతులు, స్థానికుల్లో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.సీతారామ ప్రాజెక్టు ద్వారా తమ చెరువుకు సాగునీరు అందడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ.. ఇకపై రెండు పంటలకు కూడా ఎలాంటి సాగునీటి ఇబ్బందులు ఉండవని ధీమా వ్యక్తం చేశారు. ఈ జలాలతో తమ వ్యవసాయ భూములు సస్యశ్యామలం కానున్నాయని వారు సంతోషం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు సుగ్గల నరసింహారావు, సున్నం సమ్ములు, మరియు రైతులు పలగాని నాగేంద్రబాబు, పాడియా జోగారావు, లాకావత్ సత్యనారాయణ, మల్లెల స్వామి, వడ్డే నరసింహారావు, ఇజ్జిగిరి సత్యం తదితర గ్రామస్తులు పాల్గొని గోదావరి జలాల చేరికపై హర్షం వ్యక్తం చేశారు.



పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి - ఎస్‌హెచ్‌ఓ విజయ్ సింహారెడ్డి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 19:

అన్నపురెడ్డిపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 70వ పాఠశాల క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్‌హెచ్‌ఓ విజయ సింహారెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద్‌కుమార్ హాజరై క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ





విజయ సింహారెడ్డి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, ప్రతి విద్యార్థీ పాఠశాల స్థాయి నుంచే క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖాధికారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ.. గురుకుల పాఠశాల



ప్రధానోపాధ్యాయులు తంబళ్ల బాలరాజు ఆధ్వర్యంలో మండల క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. 14, 17 సంవత్సరాల వయసు విభాగాల విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి త్వరలో జరిగే జోనల్ స్థాయి పోటీలకు పంపిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులందరినీ ఎంఈఓ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణా రావు, అలాగే వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యవంతమైన సమాజం- కార్పొరేటర్ బత్తుల మధుచంద్



పాల్వంచ అన్వేషనేత్రం సెప్టెంబర్ 19: పాల్వంచ 38వ డివిజన్‌లోని టీచర్స్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ పాల్గొన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.
అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించి, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారుల అన్నప్రసన్న కార్యక్రమాల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గర్భిణీ మహిళల శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గర్భధారణ సమయంలో పోషకాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన తల్లి -- ఆరోగ్యవంతమైన శిశువు -- బలమైన సమాజం అనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ బత్తుల మధుచంద్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి, బీఆర్ఎస్ నాయకులు తుంగపాటి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్లు జిలేపల్లి సుగుణవాణి, పెరుమాళ్లపల్లి సౌభాగ్యం, నాగులు, గడ్డం గీత, కాల్వ కలావతి, ఏఎన్ఎం కృపామణి, ఆయాలు మహబూబీ, అన్నపూర్ణ, చిన్నారుల తల్లిదండ్రులు, గర్భిణీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు

విజేతలకు బహుమతులు ప్రధానం

ఉద్దీపణ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్ప

నకిరేకల్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 19 :





ఉద్దీపణ స్కూల్, నకిరేకల్ నందు నియోజకవర్గ స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల టోర్నమెంట్, జిల్లా స్థాయి సెలక్షన్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు ప్రజాగాయిని, ఉద్దీపణ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క మెడల్స్ ప్రధానం చేసి అభినందించారు.ఈ సందర్భంగా వేముల పుష్పక్క మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు,వారిని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో



రాణించేలా ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పేర్కొన్నారు.ఈ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య,మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారి మేకల నాగయ్యపిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ చౌపుగోని రజిత-శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు న్యాయం చేయాలి

గిరిజన ప్రాంతాల్లో పోలీస్ నియామకాల్లో 75శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డిని కోరిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తదితర గిరిజన ఎమ్మెల్యేలు

హైదరాబాద్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 19:

గిరిజన ప్రాంతాల్లోని స్థానిక యువతకు పోలీస్ ఉద్యోగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమం, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి గౌరవ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, సహచర గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ,గిరిజన ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న స్థానిక యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో సముచిత ప్రాతినిధ్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గిరిజన ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, సామాజిక--ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక యువతకు ప్రత్యేక అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.“గిరిజన ప్రాంతాల్లో పోలీస్ ఉద్యోగం అంటే కేవలం ఒక ఉద్యోగం కాదు.. స్థానిక యువతకు భవిష్యత్తుకు భరోసా, వారి కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం, గిరిజన సమాజానికి ఆత్మవిశ్వాసం” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచడం ద్వారా నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు, పోలీస్ శాఖలో స్థానిక పరిస్థితులపై అవగాహన ఉన్న యువతకు అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు. స్థానిక యువత పోలీస్ వ్యవస్థలో భాగస్వాములైతే ప్రజలకు పోలీసులకు మధ్య మరింత విశ్వాసపూర్వక సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు.గతంలో గిరిజన ప్రాంతాల యువతకు ఎదురైన ఉద్యోగ అవకాశాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, 75 శాతం రిజర్వేషన్ అమలుకు అవసరమైన రాజ్యాంగ, చట్టపరమైన



అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని కోరినట్లు తెలిపారు.గిరిజనుల హక్కులు, సంక్షేమం, విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గిరిజన యువతకు న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకుంటారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి, గిరిజన యువతకు మెరుగైన భవిష్యత్తు కల్పించడం కోసం అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలి



కమలాపూర్,అన్వేషనేత్రం సెప్టెంబర్ 19:



కమలాపూర్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్,ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి త్వరలో అమలు చేయబోవు సంక్షేమ పథకాల గూర్చి సవివరంగా వివరించనైనది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో గుండె బాబు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరూ సిరి సంపదలు,సుఖసంతోషాలతో ఉండాలి.. ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

అన్వేషనేత్రం,వైరా సెప్టెంబర్ 19:



భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన కార్యక్రమం.వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి సందర్భంగా విఘ్నేశ్వరునికి శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తూ వైరా నియోజకవర్గ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు.భక్తి శ్రద్ధలతో సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. “గణపతి బప్పా మోరియా” నినాదాలతో కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో కొనసాగింది.

అన్ని వర్గాల ప్రజల సహకారంతోనే సూర్యాపేట బంధు విజయవంతం

పట్టణ బంద్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

బుల్లెట్ ట్రైన్ సాధన సమితి, జేఏసీ కమిటీ సభ్యులు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 19 (అన్వేషనేత్రం):

సూర్యాపేట పట్టణంలో శుక్రవారం నాడు జరిగిన బందుకు పూర్తిగా సహకరించిన వర్తక వ్యాపార వర్గాలకు మరియు హోటల్స్ యజమానులకు మెకానిక్ లకు బందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బుల్లెట్ ట్రైన్ సాధన సమితి తరపున ధన్యవాదాలు తెలియజేశారు . శనివారం సుధా బ్యాంకు ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎండలను కూడా లెక్క చేయకుండా పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు బందులో పాల్గొన్నారని తెలిపారు సూర్యాపేట ప్రజల ఐకమత్యాన్ని ఈ బందు ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశామని, బంధు కు మద్దతుగా నిలిచిన పాఠశాల కళాశాలల యజమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ సంఘాలు బీసీ సంఘాలు ప్రజా సంఘాలకు ధన్యవాదాలు తెలియజేశారు. బందులో బ్యాంకులు కార్పొరేట్ సంస్థలు షాపింగ్ మాల్స్ కూడా మూసివేయడం జరిగిందని వారు చెప్పారు. సూర్యాపేట బందు బుల్లెట్ ట్రైన్ సాధనలో ఒక కీలకమైన సంఘటన అని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దిరెడ్డి రాజా, బిఆర్ ఎస్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సిపిఎం పార్టీ మల్లు, నాగార్జున రెడ్డి , నెమ్మది వెంకటేశ్వర్లు, సిపిఐ బూర వెంకటేశ్వర్లు, సిపిఐ ఎం ఎల్ మందాడి దేవిడ్, ప్రజాపంథా శివకుమార్, బిజెపి నుండి చల్లమల్ల నరసింహ, సలిగంటి వీరేంద్ర, ఎల్గూరి రామ్మూర్తి , కర్నాటి కిషన్, పెద్దిరెడ్డి గణేష్, బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ జానకిరామిరెడ్డి, భూపతి రాములు తదితరులు పాల్గొన్నారు.

కేబి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నప్రసాద వితరణ

కుమ్మరి బజార్ లో విఘ్నేశ్వరుని 18వ వార్షికోత్సవ వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :19 (అన్వేషనేత్రం):

సూర్యాపేట శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కేబీ యూత్ ఆధ్వర్యంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా 6వ రోజు శనివారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కుమ్మరి బజార్‌లోని గణేష్ మండపం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు 37వ వార్డులో కుమ్మరి బజార్‌లోని గణేష్ మండపం వద్ద మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కేబీ యూత్ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు, స్థానిక పెద్దలు, మహిళలు, యువత మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదాన్ని వడ్డించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.నిర్వాహకులు చేసిన ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కేబీ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణగంటి శ్రీనివాస్ (టైసన్), విగ్రహ దాత బైరు వినయ్ గౌడ్,రెడ్డిపల్లి లింగయ్య, మహేత్ శ్రీనివాస్ సింగ్, కందుకూరి రమేష్, నామెపెల్లి నగేష్,ఉల్లి రాజు, శ్రీ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బైరోజు మహేష్,బైరోజు సురేష్,బైరోజు మహేష్,బూర సతీష్,రెడ్డిపల్లి శివ,రెడ్డిపల్లి వెంకటేష్ మద్దెబోయిన వెంకటేష్,గుసగంటి సాయి,అసంతుల సాయి(కార్తీక్),కర్ణకంటి కర్ణాకర్,ఖమ్మంపాటి శ్రీను,పి.రోహిత్,బీరోజు నితిన్,బైరోజు హరిదీప్,బైరోజు పున్నయ్య,ఎస్ కే సయ్యద్ పాషా,మద్దోజు శ్రీకాంత్, ఎండి.పరోజ్,బి.రోహన్,బూర అఖిల్,వావిరాల రాంబాబు, నాగుల్ మీరా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో పందిరిగుండుతండాకు తాగునీరు.. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నల్లగొండ, సెప్టెంబర్ 19 (అన్వేషనేత్రం ప్రతినిధి):

మండలంలోని పందిరిగుండుతండాలో నెలకొన్న తాగునీటి సమస్యకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ చొరవతో పరిష్కారం లభించింది. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసి నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు పందిరిగుండుతండాకు చేరుకుని సమీపంలోని పెండ్లిపాకుల రిజర్వాయర్ నుంచి మొండి కట్టల చెరువులో ఏర్పాటు చేసిన బావిలోకి నీటిని తరలించారు. అనంతరం బోర్ల ద్వారా తండాకు తాగునీటిని సరఫరా చేశారు. దీంతో పందిరిగుండుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు తాగునీరు అందుబాటులోకి వచ్చింది. సమస్యపై వెంటనే స్పందించి అధికారులు ద్వారా నీటి సరఫరా పునరుద్ధరించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమ తాగునీటి ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి అధికారులను గ్రామానికి పంపినందుకు సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు తక్షణమే చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఇదిలా ఉండగా, తండాలో తాగునీటి సరఫరాపై





ప్రత్యేక దృష్టి సారిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖల సమన్వయంతో నీటి సరఫరాను కొనసాగిస్తామని, సమస్య పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తామని పేర్కొన్నారు.

వారం రోజుల్లో సీఎం దృష్టికి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య

డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత హామీ.. స్థలంతోపాటు రూ.10 లక్షలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల డిమాండ్

నల్లగొండ,సెప్టెంబర్ 19(అన్వేషనేత్రం ప్రతినిధి):

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వారం రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత తెలిపారు. రెండో రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం ప్రకటించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. తన హయాంలో 113





మంది జర్నలిస్టుల కోసం నాలుగు ఎకరాల స్థలం కేటాయించి, ప్లాట్ల విభజన పూర్తిచేశామని తెలిపారు. ఎన్నికల కారణంగా పట్టాల పంపిణీ నిలిచిపోయిందని పేర్కొన్నారు. సిద్ధంగా ఉన్న ప్లాట్లకు పట్టాలు పంపిణీ చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కొనసాగుతున్న దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నాయకులు దండంపెల్లి సత్తయ్య, పాలడుగు నాగార్జున సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్‌రెడ్డి,జిల్లా యాదయ్య, చింత యాదగిరి, దేవరకొండ యాదగిరి, సోమ చంద్రశేఖర్, కంది సూర్యనారాయణ,కంది శ్రీను, నాయకులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోకుంటే ఉద్యమమే

కేంద్రం రూ.30 వేల కోట్ల కరువు ప్యాకేజీ ప్రకటించాలి

ఎల్‌నినో ప్రభావంతో ఎండిన పంటలకు ఎకరానికి రూ.25 వేల పరిహారం ఇవ్వాలి

22-ఏ భూములపై నిజాలు నిగ్గుతేల్చాలి, పేదలకు భూములు పంచాలి

సూర్యాపేటను కరువు జిల్లాగా ప్రకటించాలి

బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగానే వెళ్లాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :19 (అన్వేషనేత్రం):

ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులతో రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. పంట నష్టంపై సమగ్రంగా అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని యం.వి.ఎన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 50 శాతం పంటలు ఎండిపోయిన నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు కేంద్రం రూ.30 వేల కోట్ల ప్రత్యేక కరువు ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.వర్షాలు తగ్గిపోవడంతో పంటలకు నీరందక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని జాన్ వెస్లీ అన్నారు. పంటలను కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరా కోసం రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. రైతులకు కనీసం 14 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, సాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిజిస్ట్రేషన్‌తో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ పంటల బోనస్ అందించాలని కోరారు.కరువు పరిస్థితుల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధి హామీ పథకం కింద ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని జాన్ వెస్లీ అన్నారు. ఇందుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకునే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టకపోతే ప్రజలను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

22-ఏ పేరుతో పేదల భూములను లాక్కోవద్దు...

రాష్ట్రంలో భూముల ఆక్రమణలపై ప్రభుత్వం, ప్రతిపక్షాలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయని జాన్ వెస్లీ అన్నారు. 22-ఏ పేరుతో రాష్ట్రంలో మూడు లక్షల ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయని ప్రభుత్వం చెబుతోందని, వాస్తవంగా దాదాపు 30 లక్షల ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యాయని సీపీఐ(ఎం) పేర్కొంటోందన్నారు. ఈ వ్యవహారంపై రాజకీయ ఆరోపణలకు తావులేకుండా సమగ్ర కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం, మాజీ మంత్రులకు సంబంధించిన 300 ఎకరాల భూముల ఆక్రమణపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారని, మైహోమ్ సంస్థకు సంబంధించి 2,400 ఎకరాల భూముల అంశాన్ని కూడా సీఎం సభలో ప్రస్తావించారని జాన్ వెస్లీ తెలిపారు. ఇదే సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబం 400 ఎకరాల భూములను ఆక్రమించిందంటూ ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని పేర్కొన్నారు. ఎవరు ఆక్రమించినా, ఎక్కడ భూములు ఆక్రమణకు గురైనా సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని కోరారు.భూ ఆక్రమణలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పేదల పక్షాన సీపీఐ(ఎం) ప్రత్యక్ష పోరాటానికి దిగుతుందని జాన్ వెస్లీ స్పష్టం చేశారు. అవసరమైతే పేద ప్రజలకు భూములు పంపిణీ చేసేలా ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలిపారు.

ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలి...

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటును సీపీఐ(ఎం) స్వాగతిస్తోందని జాన్ వెస్లీ తెలిపారు. పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలపైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని ఫిరాయింపులను ప్రోత్సహించిందని విమర్శించారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా వివిధ పార్టీలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఒత్తిళ్లు తీసుకొచ్చి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు.ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష సభ్యులు వ్యక్తిగత విమర్శలు, దూషణలకు



హామీల అమలులో జాప్యం తగదు: మల్లు లక్ష్మి...

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతులకు 14 గంటల విద్యుత్ సరఫరా చేయడంతోపాటు రిజిస్ట్రేషన్‌తో సంబంధం లేకుండా పంటల బోనస్ అందించాలని కోరారు.గత ప్రభుత్వం రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు లేవని చెప్పిందని, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఉన్నవారికే ఇళ్లు నిర్మిస్తున్నదని విమర్శించారు. ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న అనేక మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు.వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలని, మహిళలకు ఇస్తామని ప్రకటించిన రూ.2,500ను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. హామీలను అమలు చేయకపోతే ప్రజలను సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను కేంద్ర ప్రభుత్వం వక్రీకరిస్తోందని మల్లు లక్ష్మి విమర్శించారు. చారిత్రక రైతాంగ పోరాటాన్ని హిందూ--ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం సరికాదన్నారు. భూస్వామ్య, నిరంకుశ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు సాగించిన పోరాట చరిత్రను వాస్తవ రూపంలో ప్రజలకు తెలియజేయాలని అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు, చెరుకు ఏకలక్ష్మి, నాగరపు పాండు తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అచీవర్ అబ్దుల్ నుమాన్‌కు ఘన సన్మానం


పాల్వంచ అన్వేషనేత్రం

సెప్టెంబర్ 19: గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన పాల్వంచకు చెందిన యువ క్రీడాకారుడు అబ్దుల్ నుమాన్‌ను జమాత్-ఇ-ఇస్లామీ హింద్ ఉమెన్స్ వింగ్ పాల్వంచ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నుమాన్‌కు పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు, ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్బన్ ప్రెసిడెంట్ షహనాజ్, జిల్లా రూరల్ ప్రెసిడెంట్ సఫుర సుమయ్య, జమాత్-ఇ-ఇస్లామీ హింద్ పాల్వంచ యూనిట్ ప్రెసిడెంట్ ఫహిమీద బేగం, పాల్వంచ ఖాతూన్ నజ్మా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యూనిట్ సభ్యులు పర్వీన్, నస్రిన్, సమీనా, రాబియా, అబ్దుల్ నుమాన్ తల్లి ఆయేషా ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే అబ్దుల్ నుమాన్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం పాల్వంచ ప్రజలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో, రాష్ట్ర స్థాయిలో బాక్సింగ్‌లో ప్రతిభ కనబరుస్తూ పలు విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలపై ఆసక్తితో క్రమశిక్షణతో సాధన కొనసాగిస్తూ అబ్దుల్ నుమాన్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. పాల్వంచతో పాటు తెలంగాణ రాష్ట్రానికి దేశ, విదేశాల్లో మరింత మంచి పేరు తీసుకురావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.



RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



ఆసియా గేమ్స్‌లో టీమ్‌ఇండియాకు విప్రజ్ నిగమ్ ఎంపిక

ఒక ఆటగాడి గాయం కారణంగా ఇంకో ఆటగాడికి జట్టులో చోటు దక్కడం ఏ ఆటలోనైనా మామూలుగా జరిగేదే. తాజాగా టీమ్‌ఇండియా జాతీయ జట్టులోనూ అదే జరిగింది. అయితే ఈసారి జట్టులో చోటు దక్కించుకోనున్న ప్లేయర్?కు మాత్రం ఇది అరంగేట్రం కానుండడం విశేషం. గతేడాది ఐపీఎల్?లో టోర్నమెంట్?లో రాణించిన 22ఏళ్ల దిల్లీ క్యాపిటల్స్ బౌలర్?కు ఆసియా గేమ్స్?లో ఆడే అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. మరో మూడు రోజుల్లో ఆసియా గేమ్స్ ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమ్‌ఇండియాకు రీసెంట్?గా ఎదురుదెబ్బ తగిలింది. దిల్లీ వేదికగా ఇటీవల అఫ్గానిస్థాన్?తో జరిగిన తొలి టీ20 మ్యాచ్?లో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి 'సైడ్ స్ట్రెయిన్' (పక్కటెముకల వద్ద కండరాల గాయం)కు గురయ్యాడు. దీంతో అతడు ఈ సిరీస్?లో మిగిలిన మ్యాచ్?లకు దూరమయ్యాడు. అయితే ఈ సిరీస్?తోపాటు వరుణ్ ఆసియా గేమ్స్? నుంచి కూడా దూరమయ్యాడు. దీంతో సెలక్టర్లు అతడి రిప్లేస్?మెంట్?గా ఐపీఎల్ స్టార్, స్పిన్ ఆల్?రౌండర్ విప్రజ్ నిగమ్?ను ఎంపిక చేసినట్లు ప్రముఖ వార్తా సంస్థ పీటీఐ తమ రిపోర్ట్?లో పేర్కొంది. "గాయం కారణంగా వరుణ్ కొద్దిరోజులు అందుబాటులో ఉండడు. అతడు గాయం నుంచి కోలుకోవాల్సి ఉంది. దీంతో అతడు ఈ పోటీలకు దూరమయ్యాడు. అయితే అతడి రిప్లేస్?మెంట్ కోసం సెలక్టర్ల జాబితాలో విప్రజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్ ఇద్దరి పేర్లు ఉన్నాయి. అయితే లెగ్ స్పిన్నర్? కమ్ ఆల్?రౌండ్ విప్రజ్? నిగమ్? వైపే సెలక్టర్లు మొగ్గు చూపించారు. రాబోయే ఆసియా గేమ్స్?లో వరుణ్ స్థానాన్ని విప్రజ్ నిగమ్ భర్తీ చేయనున్నాడు" అని బీసీసీఐ వర్గాలు చెప్పినట్లు పీటీఐ పేర్కొంది. విప్రజ్ నిగమ్ బౌలింగ్?తోపాటు బ్యాటింగ్?లోనూ మెరుపులు మెరిపించగలడు. 2025లో ఐపీఎల్?లో ఎంట్రీ ఇచ్చిన అతడు ఆకట్టుకున్నాడు. ఈ టోర్నీలో తన బ్యాటింగ్ నైపుణ్యాన్ని కూడా ప్రదర్శించాడు. టీ20ల్లో స్ట్రైక్ రేట్ 176గా ఉండడం విశేషం. విప్రజ్ బంతితో రాణించడమే కాకుండా, లోయార్డర్‌లో వేగంగా పరుగులు సాధించగల సామర్థ్యం అతడికి ఉంది. కాగా, అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 35 ఏళ్ల వరుణ్ చక్రవర్తి గాయపడ్డాడు. మ్యాచ్ తర్వాత అతను అసౌకర్యంగా ఉన్నట్లు తెలిపాడు. ఆ తర్వాత అతడికి ఎమ్?ఆర్?ఐ స్కాన్ చేయించగా, పక్కటెముకల్లో గాయం ఉన్నట్లు తేలింది. దీంతో అతడిని బీసీసీఐ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'కు పంపించారు. అక్కడ కొన్ని రోజులు రిహబిలిటేషన్ చేయనున్నాడు. ఇటీవలే హ్యామ్‌స్ట్రింగ్ సమస్య నుంచి కోలుకుని జాతీయ జట్టులోకి తిరిగి వచ్చిన వరుణ్ మళ్లీ తొలి మ్యాచ్?లోనే గాయపడడం అతడికి పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

ఇంగ్లాండ్ గడ్డపై పాక్‌కు ఘోర పరాభవం..

మూడో టెస్టులోనూ పాకిస్థాన్‌కు ఓటమి

ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్ జట్టు 8 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసి పాకిస్థాన్‌కు ఘోర పరాభవాన్ని మిగిల్చింది. కెప్టెన్‌గా జో రూట్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత తొలి సిరీస్‌నే క్లీన్ స్వీప్ చేయడం గమనార్హం. తొలి రెండు టెస్టులతో పోలిస్తే.. మూడో టెస్టులో పాక్ కాస్త పోరాడినా ఓటమిని మాత్రం తప్పించుకోలేకపోయింది. దీంతో నాలుగు రోజుల్లోనే టెస్ట్ మ్యాచ్ ముగిసింది. 130 పరుగుల స్వల్ప లక్ష్యంతో నాలుగో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్‌కు పాకిస్థాన్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ షాక్ ఇచ్చాడు. తొలి బంతికే డకెట్‌ను డకౌట్‌గా వెనక్కి పంపిన అబ్బాస్, అదే ఓవర్లో ఎమిలియో గేని కూడా పెవిలియన్ చేర్చాడు. కేవలం 2 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్‌పై పాక్ పైచేయి సాధించినట్లు కనిపించింది. అబ్బాస్ తన కట్టుదిట్టమైన స్పెల్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టాడు.అయితే కెప్టెన్ జో రూట్, జోర్డాన్ కాక్స్ కలిసి ఇంగ్లాండ్‌ను ఆదుకున్నారు. పాకిస్థాన్ బౌలర్ల దాడిని తట్టుకుంటూ నెమ్మదిగా స్కోరు బోర్డును ముందుకు నడిపారు. ఈ క్రమంలో పాకిస్థాన్ చేసిన పొరపాట్లు రూట్‌కు బాగా కలిసివచ్చాయి. మహమ్మద్ అలీ బౌలింగ్‌లో రూట్ బంతిని వికెట్లపైకి ఆడుకున్నప్పటికీ అది నో-బాల్ కావడంతో బ్రతికిపోయాడు. ఆ తర్వాత స్లిప్‌లో క్యాచ్ డ్రాప్ అవ్వడంతో లభించిన అవకాశాలను రూట్ పూర్తిగా సద్వినియోగం చేసుకుని అజేయ హాఫ్ సెంచరీతో జట్టును గెలిపించాడు. ఒత్తిడిని జయించిన జో రూట్, జోర్డాన్ కాక్స్ మూడో వికెట్‌కు 100కు పైగా పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. కాక్స్ కూడా తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకుని ఇంగ్లాండ్ విజయాన్ని ఖరారు చేశాడు. చివరికి 24.2 ఓవర్లలో 130/2 పరుగులు చేసిన ఇంగ్లాండ్ సునాయాస విజయాన్ని అందుకుంది. ఈ ఓటమితో పాకిస్థాన్ ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ అవకాశాలు గల్లంతయ్యాయి.ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 133 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఇంగ్లాండ్ 453 పరుగులు చేసింది. అయితే రెండో ఇన్నింగ్స్‌లో పాక్ బ్యాటర్లు పోరాడారు. దీంతో ఈ సిరీస్‌లోనే తొలిసారి ఆ జట్టు స్కోరు 200 పరుగుల మార్కును దాటింది. చివరకు 449 పరుగులకు ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆలౌట్ అయింది. అనంతరం 130 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్.. 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి.. సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది.




భారత్‌లోనే జరగనున్న ఐపీఎల్ 2027 వేలం

గత కొన్ని ఏళ్లుగా విదేశాల్లో ఐపీఎల్ వేలాన్ని నిర్వహించే ట్రెండ్‌కు బీసీసీఐ బ్రేక్ వేసింది. మంగళవారం జరిగిన ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ కీలక సమావేశంలో 2027 ఐపీఎల్ మినీ వేలాన్ని మన భారతదేశంలోనే నిర్వహించాలని నిర్ణయించారు! 2023లో కొచ్చిలో జరిగిన వేలం తర్వాత దుబాయ్, జెద్దా, అబుదాబి వంటి విదేశీ నగరాల్లో వేలాలు జరిగాయి. అయితే, 2028లో నిర్వహించే మెగా వేలాన్ని మళ్లీ విదేశాల్లో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, ఈసారి మినీ వేలాన్ని మాత్రం స్వదేశంలోనే నిర్వహించనున్నారు. మినీ వేలం కోసం తమ యాజమాన్యం, విశ్లేషకుల బృందాలను విదేశాలకు తీసుకెళ్లడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫ్రాంచైజీలు బీసీసీఐకి విన్నవించాయి. గతేడాది అబుదాబి వేలం సందర్భంగానే టీమ్స్ ఈ అభ్యంతరాలను బీసీసీఐ దృష్టికి తీసుకెళ్లాయి. ఫ్రాంచైజీల అభిప్రాయాలకు గౌరవమిస్తూ, వేలాన్ని భారతదేశంలోని ఏదో ఒక నగరంలో నిర్వహించాలని ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిర్ణయించింది.

RNI.No. TELTEL/2010/32434
అక్షయవేదిక
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



వేగం పెంచిన 'ధర్మన్'

సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ చిత్రం 'ధర్మన్' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్వత్ మారిముత్తు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మూడో షెడ్యూల్ బుధవారం ప్రారంభమైంది. ఈ విషయాన్ని దర్శకుడు అశ్వత్ తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. షూటింగ్ సెట్స్ నుంచి ఒక ఆసక్తికరమైన బిహైండ్-ది-సీన్స్ (బీటీఎస్) వీడియో క్లిప్‌ను ఆయన పంచుకున్నారు. ఈ వీడియోలో సూపర్ స్టార్ రజనీకాంత్, నటి రాశి ఖన్నాతో ముచ్చటిస్తూ కనిపించారు. "ధర్మన్ మూడో షెడ్యూల్ కోసం మళ్లీ తలైవర్‌తో కలిశాను" అంటూ ఈ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించారు. ఈ క్లిప్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇటీవలే సెప్టెంబర్ 4న ఈ చిత్ర రెండో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే.

'ది ప్యారడైజ్'కు సెన్సార్ పూర్తి..

నేచురల్ స్టార్ నాని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ప్యారడైజ్' సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఏ సర్టిఫికేట్ జారీ చేసింది. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించిన ఈ సినిమా మొత్తం 2 గంటల 49 నిమిషాల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం గురించి నాని మాట్లాడుతూ, తన 18 ఏళ్ల సినీ కెరీర్‌లో ఇంతగా శ్రమించిన సినిమా మరొకటి లేదని అన్నారు. "శారీరకంగా, మానసికంగా 'ది ప్యారడైజ్' నన్ను బాగా అలసిపోయేలా చేసింది. ఇంత కష్టపడి నేను మరో సినిమాకు పనిచేయలేదు" అని ఇటీవల మీడియా సమావేశంలో తెలిపారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులపై కూడా ఆయన స్పష్టత ఇచ్చారు. "సినిమాలో నీటి అడుగున సన్నివేశాలు ఉన్నాయని, వెయ్యి మందితో ఫైట్ ఉంటుందని వార్తలు వస్తున్నాయి. వాటిలో నిజం లేదు. ఇది ఒక వాస్తవిక కథ. యాక్షన్ సన్నివేశాలు చాలా ఉన్నాయి. హింసలో కూడా ఓ భావోద్వేగం ప్రేక్షకులకు కనపడుతుంది" అని వివరించారు. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల మాట్లాడుతూ, "సినిమా కాస్త ఆలస్యమైనా, విడుదలైన ప్రతి అప్‌డేట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇది ఒక విప్లవాత్మక, భావోద్వేగభరితమైన చిత్రం. తల్లీకొడుకుల కథతో పాటు, అణచివేతకు గురైన ఒక సమాజం కథ ఇది" అని అన్నారు. కాళోజీ మాటలను గుర్తుచేస్తూ, "'పుట్టుక మనది, చావు మనది, కానీ మన బతుకంతా దేశానిది' అనే వాక్యం ఈ కథకు స్ఫూర్తి. దేశం కోసం పోరాడిన ప్రజలకు, అదే దేశంలో చోటు లేనప్పుడు ఏం చేయాలో తెలియక తిరగబడటమే 'ది ప్యారడైజ్' కథ" అని తెలిపారు. అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తిస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 24న విడుదల కానుంది.

స్టైల్‌ని బాగానే వాడేశారు

కంటెంట్ ఉన్నోడికి కటౌట్ చాలు.. ఈ సినిమా డైలాగ్‌ను సినిమాలకే ఆపాదిస్తే.. 'కంటెంట్ మీద నమ్మకం తక్కువ ఉన్నప్పుడు కాంట్రవర్సీ చాలు' అని మార్చొచ్చు. ఇది ఏ ఒకరినో ఉద్దేశించి అన్న మాట కాదు. ఇప్పటివరకు టాలీవుడ్‌లో జరిగిన సినిమా కాంట్రవర్సీలు, ఆ తర్వాత ఆ సినిమాలు పొందిన లాభాలు చూసి అన్నమాట ఇది. ఇక్కడ పేర్లు చెప్పం కానీ.. యువ హీరోలు.. యువ స్టార్ హీరోలు, యువ ప్రామిసింగ్ హీరోలుగా మారడానికి ఈ స్టైల్‌ని బాగానే వాడేశారు. ఇప్పుడు ఎందుకు ఈ చర్చ అనుకుంటున్నారా? ఇప్పుడు టాలీవుడ్‌లో రిలీజ్‌కి రెడీ అవుతున్న ఓ సినిమాకు సంబంధించి ఇదే మాట వినిపిస్తోంది. సమాజంలో చర్చని లేవనెత్తే సినిమా ఇది. ఎంతగా చర్చ జరిగితే మా సినిమాకి అంత మంచిది. ట్రైలర్ విడుదలైన వెంటనే మా సినిమాపై చర్చ మొదలైంది. అది మంచిదే. ఒక రకంగా ట్రైలర్‌తో మేం ప్రేక్షకుల్ని ముందుగానే సిద్ధం చేశాం అని హీరో ఆ సినిమా గురించి ఇటీవల మాట్లాడారు. ఈ మాటల వెనుక అర్థం డిస్కషన్ ఆ తర్వాత ఫుట్‌ఫాల్స్ అని అర్థమవుతోంది. ఇక ఆ సినిమా నిర్మాత అయితే.. సినిమాలో ప్రేక్షకులు ఊహించని విషయాలు, షాకులు మరిన్ని ఉంటాయనేలా మాట్లాడారు. ప్రేక్షకులను ముందే ప్రిపేర్ చేసే ప్రయత్నం ఇది అనిపిస్తోంది. ఈ సినిమాకు రెగ్యులర్ సినిమాల తరహా ముగింపు ఉండదని చెప్పిన నిర్మాత.. సినిమా ఉన్నట్లుండి, ఆగిపోయినట్లు అనిపిస్తుందని, ప్రేక్షకులు అనుకున్నట్లుగా క్లైమాక్స్ ఉండదని చెప్పారు. అలాగే కాస్త 'అతి' డైలాగ్‌లు అనిపించుకున్నవి సినిమాలో ఇంకా బాగుంటాయి అని కూడా చెప్పారు. ఈ సినిమాలోని సీన్స్, మాటలు ఇప్పటివరకు ఎక్కడా చూసి ఉండరని.. అంత సహజంగా తీశారని కూడా ఆ నిర్మాత చెబుతున్నారు. ఇదంతా చూస్తుంటే సినిమా విడుదల తర్వాత 'బేబీ' తరహా చర్చ, రచ్చ అయితే పక్కా అనిపిస్తోంది. మరి ఏమవుతుందో చూడాలి.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434